జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 270 | హైదరాబాద్, డిసెంబరు 10 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# కొలువుదీరిన [redacted]

# కొత్త శాసనసభ

- ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించిన అక్బర్
- మొదట ప్రమాణం సీఎం రేవంత్, ఆ తర్వాత డిప్యూటీ సీఎం భట్టి
- కార్యక్రమాన్ని బహిష్కరించిన బీజేపీ
- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ గైర్హాజరు

హైదరాబాద్ : తెలంగాణ మూడో అసెంబ్లీ లో మొత్తం 119 మంది ఎమ్మెల్యేలకు గానూ 99 మంది ఎమ్మెల్యేలు ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. మరో 18 మంది ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ సభ్యులతో ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయించారు.మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 60 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకార అనంతరం అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేశారు.

**ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..**

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



**ఎనుముల రేవంత్ రెడ్డి**
సీఎం, హోం, శాంతిభద్రతలు, సాధారణ పరిపాలన, పట్టణాభివృద్ధి



**మల్లు భట్టి విక్రమార్క**
ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖలు, విద్యుత్




**బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..**

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

**ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం**

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫీకర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్.

**సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు**

## డిసెంబర్ చివరి వారంలో విజయవాడలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ భారీ బహిరంగసభ...




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) : అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ విజయవాడ వేదికగా భారీ బహిరంగ సభను డిసెంబరు 27 నుంచి 30వ తేదీ మధ్యకాలంలో ప్రజలకు అంకితం చేయటానికి సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆల్ తెలుగు ప్రజా పార్టీ(ఏ టి పి పి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. శనివారం విజయవాడ, సూర్యారావుపేట పార్టీ ఆఫీసు లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పార్టీ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు,కె రవి కుమార్ డాక్టర్ కందుల చందు లతో పాటు పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో నిర్వహించనున్న ఈ సభకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 కార్ల తో, సాంస్కృతిక బృందాలతో ర్యాలీని నిర్వహించి విజయవాడ ప్రాంతంలో సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ వివిధ సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల సభ్యులు, పార్టీ కార్యకర్తలు తమ తమ వాహనాలలో బంధుమిత్రులతో, సాంస్కృతిక బృందాలతో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## ఆరు నెలల్లో 7.7 శాతం చేరుకోకున్న భారత్ జిడిపి : మోడీ



న్యూఢిల్లీ : భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు.

SNEHA MACS
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
PAY BACK TO SOCIETY SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# ఫ్రీ బస్ పై మహిళల హర్షం

## పట్టణాల్లో రోజువారి కూలీ చెసుకోవచ్చటుంన్న గ్రామీణ మహిళా కూలీలు .

## మహాలక్ష్మి పథకం తో ఆర్.టి.సి. బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల , డిసెంబర్ 9, ప్రజా పాలన :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం పై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా శనివారం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొదటిరోజు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసిన మహిళలు ఈ పథకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పట్టణాల్లో కూలీ పనులు చేసుకుని తిరిగి సొంత ఇంటికి వెళ్లేందుకు ఈ పథకం చాలా ఉపయోగప డుతుందని పలువురు మహిళలు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మరింత ఆర్థిక తోడ్పాటు అవుతుందని పలువురు మహిళలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు మహిళలు ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, నిర్మల్ , ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో ఆయా జిల్లాల కలెక్టర్లు మధ్యాహ్నం ఒంటి గంటకు మహాలక్ష్మి పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు.

**మహాలక్ష్మి పథకం తో ఆర్.టి.సి. బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం**

మహాలక్ష్మి పథకం తో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి. ఎస్. ఆర్. టి. సి.) బస్సులలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్య, ఆర్.టి.సి. మంచిర్యాల డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ తో కలిసి మహాలక్ష్మి పథకం స్మార్ట్ కార్డులను మహిళలకు అందజేసి, బస్సును ప్రారంభించి మంచిర్యాల నుండి సి. సి. సి. వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందని, మహిళలు మహాలక్ష్మి స్మార్ట్ కార్డు పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహాలక్ష్మి కార్డు కలిగిన బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి కిష్టయ్యతో కలిసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జరుగుతుందని, అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రులలో తక్షణమే అమలు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పథకం అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 09, ప్రజాపాలన : మంచిర్యాల మున్సిపాలిటీ 35వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆఫ్రిన్ సుల్తానా గౌసుద్దీన్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ లోని ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో తాము పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ఉండాలి



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ ఆధ్వర్యంలో స్థానిక ఐ బి లో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కృష్ణ హాజరయ్యారు. ముందుగా సోనియాగాంధీ చిత్రపటానికి నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు నిర్మల, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కృష్ణ మాట్లాడారు. ఆరు గ్యారెంటీ హామీల్లో రెండింటిని సోనియాగాంధీ పుట్టినరోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరం అన్నారు. ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం ఉండాలని, ప్రజల సంక్షేమానికి పట్టం కట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.

## శ్రీనిధి కళాశాలల చైర్మన్ అనిల్ నెహ్రూ ట్రైసైకిల్ బహుకరణ



మధిర డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెర్రీపోతుల ఆదం గతంలో యాక్సిడెంట్ జరిగినది. వారికి శ్రీనిధి కళాశాలల చైర్మన్ అనిల్ నెహ్రూ ట్రైసైకిల్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మరియు బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమే

### కేంద్రమంత్రి అశ్వనీ వైష్టవ్



సింహచలం ..: కంటకా పల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమేనని రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ వెల్లడించారు.. సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని చెప్పారు. 'త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్ళు పట్టాలెక్కనున్నాయి. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోంది. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడొద్దు. ఏపీలో రైల్వేల అభివృద్ధి కోసం 8వేల 406కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. భూ కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోంది. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయి. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయి'అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## హైదరాబాద్ గాంధీభవన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.**




హైదరాబాద్ డిసెంబర్ 09 ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రకటన జరిగినందున డిసెంబర్ 9 (ఈరోజు) చాలా చారిత్రాత్మకమైన రోజు అని,యూపీఏ ప్రభుత్వం ఈ రోజునే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిందని తెలిపారు,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నీళ్లు నిధులు నియామకాలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని ప్రజలు సంతృప్తిగా జీవించడానికి దశాబ్ద కాలం ఎదురు చూడాల్సి వచ్చింది,తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోసం అద్భుతమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగింది.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి ప్రభుత్వ ఏర్పాటును కానుకగా ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అంకితం, గాంధీభవన్ సాక్షిగా కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రజల ఆశయాలు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూ.చ తప్పకుండా ఈ ప్రభుత్వం అమలు చేస్తుంది,ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ ప్రజల కోసమే పనిచేస్తుంది. ప్రజల సంపదను ప్రజలకు పంచడానికి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. రాష్ట్ర మహిళలందరికీ ఈ సందర్భంగా నా ప్రత్యేక అభినందనలు.

## ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ : రక్షణమంత్రి రాజ్‌నాథ్



ఢిల్లీ: కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫిక్కీ 96వ ఏజీఎంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఆర్థికాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని.. కాబట్టి భారత్ ఆర్థిక ప్రగతి ఇతర దేశాల ఆర్థిక ప్రగతిపై సైతం ప్రభావం చూపడం సహజమేనన్నారు. భారతదేశాన్ని నేటి కాలంలో గ్రోత్ ఇంజిన్ అని పిలవడానికి ఇదే కారణమన్నారు. నేడు ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఒకటిగా ఉందన్నారు. 2027 నాటికి ఎంతోమంది నిపుణులు తొలి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. చైనా అభివృద్ధి వేగం తగ్గుతుందని, భారత్ అభివృద్ధి వేగం పుంజుకోనుందని నివేదిక పేర్కొంది. అంతకుముందు, ఫిక్కీ ఏజీఎంను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, పరిశ్రమలు సమిష్టిగా ఇందుకోసం ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని.. దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయన్నారు. ఇన్వెస్టర్లు భారత్‌కు తరలిరావడం మన ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పెరిగిందని తెలియజేస్తుందన్నారు. విదేశీ బ్యాంకర్లు భారతీయ కరెన్సీని ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైనదిగా పేర్కొంటున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## బహిష్కరణ వేటు చెల్లుతుందా ?



డిల్లీ డిసెంబర్ 09 ప్రజాపాలన ప్రతినిధి:పశ్చిమబెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలు మహువా మొయిత్రాపై లోక్ సభ సెక్రటేరియట్ వేటు వేసింది. పార్లమెంటుకు సంబంధించి మొయిత్రా అనైతికంగా, అసభ్యంగా ప్రవర్తించిన కారణంగానే ఆమెను పార్లమెంటు నుండి బహిష్కరించినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ విషయాన్ని బిర్లా ట్వీట్ ద్వారా చెప్పారు. ఎంపీని సభ నుండి బహిష్కరించాలని ఎథిక్స్ కమిటి చేసిన సిఫార్సును లోక్ సభ సెక్రటేరియట్ ఏకీభవించినట్లు చెప్పారు. ఆమెకు ఎంపీగా కొనసాగే అర్హత లేదని బిర్లా అభిప్రాయపడ్డారు.మొయిత్రా బహిష్కరణ అంశాన్ని సభలో స్పీకర్ ప్రవేశపెట్టారు. పార్లమెంటు తీర్మానానికి మెజారిటి సభ్యులు సానుకూలంగా స్పందించారు. అయితే దీన్ని వ్యతిరేకిస్తు ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించారు. ఇపుడు విషయం ఏమిటంటే సభలో మెజారిటి ఉందనిచెప్పి అధికారపార్టీ లేదా కూటమి ఏమి చేయాలని అనుకుంటే అది చేసేస్తోందని,నిజానికయితే ఎంపీని బహిష్కరించే అధికారం లోక్ సభ స్పీకర్ కు కానీ లేదా పార్లమెంటుకు గాని లేదు అనే అభిప్రాయం.

## ఆల్కహాల్ డిస్టిలరీపై ఐటీ దాడులు..

**డబ్బు కట్టలు లెక్కపెట్టలేక అలసిపోయిన కౌంటింగ్ మెషీన్స్.**



ఒడిశా డిసెంబర్ 09 ప్రజాపాలన ప్రతినిధి:ఐటీ శాఖ దాడుల్లో దొరికిన నోట్లను అధికారులు లెక్కపెట్టలేక విసిగిపోయిన కథనాలు ఇప్పటికే అనేకం విన్నాం, చూశాం..కానీ, ఐటీ దాడుల్లో పట్టుబడిన డబ్బు కట్టలు లెక్కపెట్టలేక కౌంటింగ్ యంత్రాలే అలిసిపోయాయి.. వినటానికి షాకింగ్ ఉన్నప్పటికీ.. ఇది నిజంగా జరిగింది, ఒడిశాలోని బోలంగిర్, సంబల్‌పూర్, రాంచీ, జార?ండ్‌లోని లోహర్‌దగాలో ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. ఒడిశా, జార?ండ్‌లోని బుద్ధ్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (బీడీపీఎల్)కు చెందిన స్థలాలపై ఐటీ శాఖ అధికారులు దాడులు చేశారు. బుధవారం వరకు కంపెనీకి సంబంధించిన పలు చోట్ల భారీగా నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన నగదు మొత్తం రూ. 50 కోట్లకు పైగానే ఉందని అధికారులు వెల్లడించారు. పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటంతో డబ్బు లెక్కింపు కోసం తీసుకొచ్చిన యంత్రాలు కూడా పనిచేయడం మానేశాయని ఐటీ అధికారులు వెల్లడించారు. బుధవారం వరకు 50 కోట్లు మొత్తం నోట్ల లెక్కింపు పూర్తయింది. నోట్లను ఇంకా లెక్కించాల్సి ఉందని అధికారులు చెప్పారు.. కానీ కౌంటింగ్ మిషన్లు చెడిపోవడంతో అధికారులు నోట్ల లెక్కింపును తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం.

## గత ప్రభుత్వ సలహాదారులను తొలగించిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలు మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని రేవంత్ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు స్పెషల్ ఆఫీసర్లను కూడా రేవంత్ ప్రభుత్వం తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

రేవంత్ ప్రభుత్వం తొలగించింది వీరినే...

1. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్ 2. ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ

3.సాంస్కృతిక, దేవాదాయ సలహాదారు కేవీ రమణాచారి(రీసెంట్ రిజైన్)

4.ప్రభుత్వ ప్రధాన సలహాదారు చెన్నమనేని రమేష్ 5. హోంశాఖ సలహాదారు అనురాగ్ శర్మ6.ముస్లిం మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్ 7. అటవీ సంరక్షణ శాఖ ముఖ్య సలహాదారు శోభ

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన ) : ఆలిండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న అనాథ ఆశ్రమంలో చిన్నారులకు దుప్పట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి,జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోషి మహేశ్ ముదిరాజ్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్,అర్కల విజయ్ గౌడ్, మిద్దెల సీతారాం రెడ్డి, పరశురాం గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్,బైండ్ల దయానంద్, ధర్మారెడ్డి, చెవిటి శ్రీనివాస్, సిరిగల్ల రాజశేకర్, బొట్ల నాగరాజు, సత్యనారాయణ, చింతకింది యాదగిరి, చింతకింది శ్రీకాంత్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవసారి ఎమ్మెల్యేగా కె.పి.వివేకానంద్ ప్రమాణ స్వీకారం




కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన ) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మూడవసారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కె.పి.వివేకానంద్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడవసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం కల్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన ) : తెలంగాణ కల సాకారం చేసిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కెక్ కటింగ్ చేసి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీ కి కానుకగా ఇచ్చిన తెలంగాణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ,కోలన్ శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకురాళు ళ్ళ , కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**టి వి యు వి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్**



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 09, ప్రజాపాలన : జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా రెండో శనివారం సెలవు దినం అయిన కేవలం ఫీజుల కోసం తరగతులు నడుపుతూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయని టి వి యు వి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల విషయంలో మాముల్లకు తలొగ్గి చూసి చూడనట్లు వ్యవహరించడం తోనే యాజమాన్యాలు ఇలా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాయని,ఈ విషయంపై వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి నిబంధనలకు తూట్లు పొడుస్తున్న ఆ ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు



ఇబ్రహింపట్నం డిసెంబర్ తేదీ 9 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజు సందర్భంగా ఆరుట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా అధ్వర్యంలో ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రామ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి మంచాల మండలం సహకార బ్యాంక్ డైరెక్టర్ వేదిరే హన్మంత్ రెడ్డి కలిసి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వచ్చిన సీనియర్ నాయకుల కోసం ప్రధాన మంత్రి పదవి త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలి అని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్న సమయంలో పన్నెండు వందల మంది ఉద్యమ కారులు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారు అది చూసిన సోనియా గాంధీ చలించి పోయి ఎలాగైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలి అని పార్టీ పెద్దల తో చర్చించి తెలంగాణ రాష్ట్రం ప్రకటన చేసిన గొప్ప నాయకురాలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియా గాంధీ అన్నారు మా ప్రాణం ఉన్నంత వరకు సోనియా గాంధీ కుటుంబంకోసం కాంగ్రెస్ పార్టీ లోపని చేస్తాం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటం అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ సుంకరి పాండు గౌడ్మంచాల మండలం కిషన్ సెల్ మండలం అధ్యక్షుడుకావాలి బుగ్గ రాములు ముదిరాజ్,యంపి టీసి. కావాలి శ్రీనివాస్ ముదిరాజ్,పంబల. బుగ్గ రాములు ముచ్చర్ల. వెంకటేష్ యాదవ్,గుడ్డి మల్ల చెంద్రయ్య ముదిరాజ్,మాదగోని జంగయ్య గౌడ్,చెరుకు నర్సిహ్మా గౌడ్ అంతటి రాజు గౌడ్,సాతిరి. ఎల్లేష్ చిందం. ఐలయ్య,మెగవత్ లక్ష్మ నాయక్ మర సురేష్వస్పరి కుమార్,సుంకరి ప్రవీణ్ గౌడ్ లచ్చాగారి జంగా రెడ్డి,కొళ్లోజు సత్యం చారిరావుల రాఘవ,యండి. అశ్రప్ వెదిరే సికిందర్ రెడ్డి,దాసరమోని. అశోక్ ముదిరాజ్,బుడిగల పరమేష్ కొండూరి లింగం,మెగవత్. అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో పాండు శాసనసభ్యులు బి మహా రెడ్డి మా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ను ప్రారంభించారు శనివారం రోజు తాండూర్ ఆర్టీసీ డిపో లో ఉచిత ప్రయాణం పథకం మహాలక్ష్మి పథకం నాయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం వారు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం మా లక్ష్యం పథకం ప్రారంభించినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. వంద రోజులలో ఆరు గ్యారంటీలు పథకంలో పథకం నామలిచేనున్నట్లు ఆయన తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు ఓటర్లకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సమత కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారాసింగ్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి బషీరాబాద్ ఎంపీపీ ప్రెసిడెంట్ కరుణ, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు అజయ్ ప్రసాద్ తాండూర్ పట్టణ అధ్యక్షులు అభి భులాల మండల కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి కార్యకర్తలు నాయకులు కౌన్సిలర్ వనజ, బాల్ రెడ్డిపాల్గొన్నారు.

## గెలిసిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు..

**ముస్లిం మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా..**



తల్లాడ, డిసెంబర్ 9 (ప్రజా పాలన న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే రెండు పథకాలను అమలు చేసి ప్రజలకు కాంగ్రెస్ పై ఉన్న విశ్వసనీయతను నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా పేర్కొన్నారు. శనివారం తల్లాడలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారని తెలిపారు. ప్రతి మహిళ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలను మహారానులను చేయాలనే ఉద్దేశంతో త్వరలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు 2500 చెల్లిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎలా పథకాలు అందించారో.. అంతకుమించి రేవంత్ రెడ్డి సుపరిపాలన అందిస్తారని తెలిపారు. రైతులకు, నిరుద్యోగులకు త్వరలోనే మంచి శుభవార్త చెబుతారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టి విక్రమార్కలకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు రావుల గోపి గౌడ్, యాదవ సంఘం నాయకులు రాగం రమణ, ముస్లిం నాయకులు హుస్సేన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు అనుభవించిన పదవులు సోనియా గాంధీ దయవల్లే..

**రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం.ప్రతాప్**




కుత్బుల్లాపూర్ , (ప్రజా పాలన ): గత పాలకులు అనుభవించిన పదవులు సోనియా గాంధీ దయవలెనని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.ఎం.ప్రతాప్ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని అన్నారు. ఈ దేశానికి మరింత సేవ చేయడానికి సోనియా గాంధీ కి, ఆయురారోగ్యాలు, శక్తిని, యుక్తిని, ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నానన్నారు. దేశంలో,రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాబక్ష, బిజిలి కృష్ణ, గరిగే రమేష్, మహమ్మద్ పాషా, బాబుమియా, మహమ్మద్ ఖాన్, గౌస్, జాకీర్, నారాయణ, మాద రమేష్, మహమ్మద్ రషీద్, అచ్చిబాబు, శరభయ్య, బేకు దశరథ్, బిజిలి శంకర్, లక్ష్మణ్, జంగయ్య గౌడ్, అప్పలనాయుడు, భూమయ్య, బుచ్చిరెడ్డి, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉలిపి వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బలవంత్ రెడ్డి,పోతరాజు రాజేందర్ కుమార్, రాజ్ ఠాకూర్, కన్నా, మధు, మొయినుద్దీన్, సంజు, ఇర్ఫాన్, శాంత, భాగ్య, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిమండలిలో బంజారా ప్రతినిధులకు అవకాశం కల్పించాలి

**బంజారా సేవా సంఘ్ డిమాండ్**



మేడిపల్లి, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిమండలిలో బంజారా ప్రతినిధులకు అవకాశం కల్పించాలని ఆలిండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఆలిండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్ అధ్యక్షతనలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10% ఉన్న గిరిజనుల్లో 7.5% ఉన్న బంజారాలకు మంత్రిమండలిలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి సోమలాల్ నాయక్, రాష్ట్ర కార్యదర్శిలు భూక్య సుమన్, కేతావత్ సుభాష్ నాయక్, విష్ణు నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నానావత్ రెడ్యానాయక్, ట్రెజరర్ డిఎస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క గెలుపొందినందుకు మొక్కుబడి తీర్చుకున్న మర్లపాడు సిద్ధినేని గూడెం గ్రామానికి చెందిన మహిళలు



మధిర డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలం మర్లపాడు, సిద్ధినేని గూడెం గ్రామానికి చెందిన 40 మంది మహిళలు చెప్పులు లేకుండా పాదయాత్ర చేసుకుంటూ ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న మెట్టగుట్ట వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు నడిచి మొక్కుబడి తీర్చుకోవటం జరిగింది. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మండలం పరిధిలో మల్లు భట్టి విక్రమార్క గెలుపొందితే నడిచి వస్తామని మొక్కుకున్నామని మా కోరికలు నెరవేరినందున ఈరోజు ఆ మొక్కుబడి తీర్చుకుంటున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసిందని మహాలక్ష్మి పథకం ద్వారా ఈరోజు మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సులో ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు ఆనందంగా ఉంది వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా అభిమానులు పాల్గొన్నారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసిన నేర్ధం భాస్కర్ గౌడ్



మేడిపల్లి, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ జాతిపిత నాలుగున్నర కోట్ల ప్రజల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు త్వరగా కోలుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కేసీఆర్ పేరు మీద అర్చన చేయించి, త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, యాదయ్య, రవి, నాగు సత్యనారాయణ, బంటి, సతిష్, మధుచారి, శేఖర్ రెడ్డి, వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి శనివారం తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 010, డిసెంబరు 2023

# అజరామర కీర్తి.. అస్తిత్వ దీప్తి..

ఢిల్లీ గద్దెపై తెలంగాణ అస్తిత్వ పతాక ఆకాశమంత ఎత్తుకు సగర్వంగా ఎగిరిన అపూర్వ సందర్భం. తెలంగాణ తల్లీ తన గడ్డకు వస్తున్నానని ప్రకటింపజేసుకున్న సన్నివేశం. ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 11 రోజుల అకుంఠిత ఆమరణ దీక్షకు ఢిల్లీ తలొగ్గిన శుభతరుణం. స్వరాష్ట్ర కాంక్షను నెరవేరుస్తామని ఢిల్లీ ప్రకటించిన సుదినం. అదే 2009, డిసెంబర్ 9.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించిన అపూర్వ సందర్భం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాఫల్య సాకార ప్రక్రియకు శ్రీకారం చుట్టిన శుభదినం. 2009 నవంబర్ 29న నాటి ఉద్యమనేత, బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు ఆమరణ దీక్ష ప్రారంభించిన మొదలు 11 రోజుల పాటు నలుదిక్కులను ఏకంచేసి కేంద్రం తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని అనివార్యతను సృష్టించిన అజరామర ఘట్టం. కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసి నేటికి సరిగ్గా పద్నాలుగేండ్లు. ఈ సందర్భంగా ఆనాటి కేసీఆర్ అకుంఠిత దీక్షను మరోసారి మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమై హైదరాబాద్ నుంచి నవంబర్ 28న కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణభవన్‌కు చేరుకున్నారు. అప్పటికే 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ జైత్రయాత్రో.. కేసీఆర్ శవయాత్రో' అని కేసీఆర్ నినదించి ఉండటంతో తెలంగాణవ్యాప్తంగా ఉద్విగ్న, ఉత్కంఠభరిత వాతావరణం నెలకొన్నది. కేసీఆర్ దీక్షను అడ్డుకోవడానికి కరీంనగర్ వ్యాప్తంగా 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటెలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసీఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే ఉత్కంఠ వాతావరణం తెలంగాణ వ్యాప్తంగా ఆవహించింది.నవంబర్ 28వ తేదీ అర్ధరాత్రి కరీంనగర్‌లో క్షణక్షణం ఉతంఠ, ఉద్విగ్నం. ఉత్కంఠ.. ఉద్వేగం కలగలిసిన వాతావరణం. దీక్షను అడ్డుకొని తీరుతామన్న ప్రభుత్వం పట్టు ఓ వైపు.. దీక్ష చేసి తీరుతానన్న కేసీఆర్ పట్టుదల మరోవైపు. కేసీఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం చుట్టూ అంచెలవారీగా పోలీసుల మోహరింపు. తెలంగాణ భవనాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. అంతే ధీటుగా ప్రజలు, కార్యకర్తలు పోలీసుల ప్రయత్నాలను తిప్పికొట్టడానికి సంసిద్ధమయ్యారు. తెలంగాణ భవన్ రాత్రంతా 'ధూం ధాం..'. పది జిల్లాల తెలంగాణ రణ నినాదమై ఎగిసిపడుతున్నది. క్షణమొక యుగంలా తెలంగాణ అంతా తెల్లవారింది. నవంబర్ 29న ఉదయం తెలంగాణ భవన్‌లోనే కేసీఆర్ మీడియా సమావేశంలో ప్రభుత్వ దమనకాండను ఎండగట్టారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, మాజీ మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జీవీఆర్, రాజయ్య యాదవ్‌తో కలిసి సిద్దిపేట దీక్షాస్థలికి వాహనంలో బయల్దేరారు.తెలంగాణ భవన్ వద్ద వేలాది మంది ప్రజలు,కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున మోహరించటం.. అక్కడేం చేసినా తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే అవకాశం ఉందని గ్రహించిన పోలీసులు తమ వ్యూహాన్ని కరీంనగర్ పొలిమేరలకు మార్చుకున్నారని ఆ తర్వాత అల్గునూర్‌లో జరిగిన పరిణామ క్రమంతో తేలిపోయింది. కేసీఆర్ కాన్వాయ్ బయల్దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు చౌరస్తా వద్ద కేసీఆర్ వాహనాన్ని అడ్డుకొని ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కేసీఆర్‌ను అదుపులోకి తీసుకున్నది సాధారణ పోలీసులు కాదు. దేశ సరిహద్దుల్లో విదేశీ శక్తులు లేదా దేశ ద్రోహులతో తలపడేందుకు వినియోగించే ప్రత్యేక పోలీసు బలగం ఆక్టోపస్‌ను నాటి ప్రభుత్వం కేసీఆర్‌ను కట్టడి చేసేందుకు రంగంలోకి దింపింది.అల్గునూర్ చౌరస్తా నుంచి కేసీఆర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వరంగల్ వైపు తరలించారు. వరంగల్ కోర్టులో ప్రవేశపెడుతారని, అక్కడినుంచి వరంగల్ సెంట్రల్ జైలుకు తరలిస్తారని అటు కోర్టు దగ్గర, ఇటు జైలు దగ్గర భారీ ఎత్తున ప్రజలు, తెలంగాణవాదులు, వివిధ పార్టీల శ్రేణులు చేరుకున్నారు. విషయం తెలిసిన వెంటనే వరంగల్‌లో అగ్గిరాజుకుంది. కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు కేసీఆర్‌ను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకుంటారని సమాచారం అందుకున్న పోలీసులు 'ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట మీదుగా హైదరాబాద్ తరలిస్తారు' అని పక్కదారి పట్టించారు. నిజమే కావచ్చని విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి వెళ్లారు. అంతే వాయువేగంతో పోలీస్ వాహనశ్రేణి వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ హంటర్‌రోడ్ మీదుగా నాయుడు పంప్.. మామునూర్ మీదుగా తొర్రూర్ వైపు వాహనాలు అక్కడా తిరుమలగిరి నుంచి హైదరాబాద్ తరలిస్తారని వదంతులు. కానీ తొర్రూర్ మీదుగా నేరుగా ఖమ్మం తరలించారు. 'కేసీఆర్‌ను పోలీసులు ఖమ్మం కోర్టులో హాజరు పరిచారు' అనే దాకా తెలంగాణ అంతటా ఏం జరుగుతుందో తెలియని గందరగోళం, అయోమయం, ఆందోళన.ఖమ్మం కోర్టు కేసీఆర్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో కేసీఆర్ తన ఆమరణ దీక్షను విరమించే ప్రసక్తే లేదని ప్రకటించి జైల్లోనే దీక్షను కొనసాగించారు. ఆ తర్వాత నాటకీయ పరిణామాల నడుమ ఖమ్మం ఆస్పత్రికి.. అక్కడినుంచి నిమ్స్‌కు తరలించేదాకా క్షణమొక యుగం.. ఘడియొక గండంలా తెలంగాణ తయారైంది. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో తెలంగాణలో అగ్గి రాజుకుంది.ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. ఉద్యమకారులందరి రక్తం వేడెకింది. బస్సులు, రైళ్ల రాకపోకలు స్తంభించాయి. పరిస్థితి చేయి దాటుతుండటంతో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సీపీఎం మినహా అన్నిపార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టంచేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. పర్యవసానాలు వేటికవే పోటాపోటీగా కొనసాగాయి. కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 11 రోజులకు, సరిగ్గా 2009 డిసెంబర్ 9న కేంద్రం దిగివచ్చింది. అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు అర్ధరాత్రి అధికారికంగా ప్రకటించారు.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# అవినీతి రహిత భారత్ కై ఉద్యమిద్దాం..

భారత దేశంలో అవినీతి అన్ని రంగాల్లో అన్ని రకాల సేవల్లో పేరుకుపోయింది. రేషన్ కార్డ్ పొందడం నుండి పరిశ్రమలస్థాపన వరకు చిన్న చిన్న పనులు చేసే కాంట్రాక్టర్ల కు పనులు జరుగాలంటే అవినీతి ఒక సాధనం అయ్యింది. ప్రభుత్వ సేవలు అందించే ఉద్యోగులు సేవలు పొందే ప్రజల మధ్య అవినీతి రాజ్యమేలుతుంది. ప్రభుత్వం ఉచితంగా అందించే విద్య 'వైద్య 'సేవల్లో లంచం ఇవ్వందే పనులు జరగని స్థితి నెలకొన్నది. అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించే చట్టాలు ఉన్నప్పటికీ 'హెచ్చరికలు చేసినప్పటికీ సమాజంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. అవినీతి అధికారం ఒకే నాణానికి (బొమ్మ బొరుసుగా) రెండు ముఖాలుగా మారి పోయాయి. అవినీతి పై అవగాహన చైతన్యం కలిగించడానికి అవినీతిని ఎదిరించి ఎలా పోరాడాలి అనే విషయాలపై అవగాహన కల్పించడానికి నిర్దేశించేది అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం. దీనిని ప్రపంచమంతా జరుపుతారు. అవినీతి వల్ల జరుగుతున్న పరిణామాలు అవినీతిని అరికట్టడానికి ఉన్న చట్టాల మీద అవగాహన 'తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. 2003లో 'ఐ 'రా'స అక్టోబర్ 31న నిర్వహించిన అవినీతి వ్యతిరేక సదస్సులో ప్రతి ఏడాధి డిసెంబర్ 9తేది నాడు ప్రపంచ వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక దినోత్సవం జరుపుపాలని నిర్ణయించారు.

**అవినీతి పేదరికం**

ప్రపంచంలోఅవినీతి లేని దేశం' రంగం లేదంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. ప్రపంచ మంతా అవినీతి మయమైంది. అవినీతి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు క్యాన్సర్లలాగ పరిణమించింది. పేదల అభివృధి కొరకు అమలుచేసిన అభివృధి సంక్షేమ పథకాల ఫలితాలు లబ్ధిదారులకు అందని స్థితి నెలకొన్నది. పేదల అభివృధి కొరకు అమలుచేసిన అభివృధి పథకాలలో అవినీతి చోటు చేసుకోవడం వల్ల వారి స్థితిగతులను మార్చడానికి చేపట్టిన చర్యలు 'పథకాలు ఆశించిన ఫలితాలు ఇవ్వధం లేదు . పేదలు మరింత పేదరికం లోకి నెట్టి.వేయబడి పేదలు నిరుపేదలు లౌతున్నారు. పేదవర్గాల జీవన ప్రమాణాలు' కొనుగోలు శక్తి పెరుగక "సామాన్యుని సాధికారిత" కలగానే మిగిలిపోయింది. అవినీతి నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రభుత్వం ' ఎన్జీఓ లు' స్వచ్ఛంధ సంస్థలు సమిష్టిగా అవినీతి వ్యతిరేక పోరాటాలు చేసినప్పటికీ అవినీతిపై ప్రజలకు అవగాహాన కలిపించే ప్రయత్నాలు చేసినప్పటికీ అవన్నీ ప్రజల అవసరాల ముందు పనిచేయని స్థితి నెలకొన్నది.

**అవినీతి భారత్**

దేశంలో రాజకీయాలు' వ్యాపారాలు' ప్రభుత్వ ఆఫీసులు :ప్రైవేట్ రంగాలు' ప్రతి రంగం ప్రతి. సేవా డబ్బులు ఇవ్వందే పని జరగని స్థాయికి చేరుకుంది. ప్రభుత్వ నిధులు 'పాలసీలు' పథకాలు అల్లంత దూరాన ఆగిపోతున్నాయి.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే పలు అభివృధి సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న స్కాములు( కుంభకోణాలు) అవినీతి అడ్డగా మారి అభివృధిని అడ్డుకుంటుంది.

**అవినీతి గణాంకాలు భారత్**

2012బి2019 అధ్యయనం ప్రకారం మనదేశం( భారత్) అవినీతి ఎక్కువగా జరుగుతున్న దేశాల జాబితాలో వుంది . చైనా తో పోలిస్తే అభివృద్ధిలో మనదేశం వెనుకబడి ఉన్న అవినీతిలో మాత్రం ముదంజలో వుంది. ప్రపంచంలోనే అవినీతి బాగా ప్రభలిన దేశాలలో భారత దేశం ఉన్నది .

"ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ" అద్యయనం ప్రకారం ప్రభుత్వ ఆఫీసుల్లో పని కావాలంటే పని కోసం 75 శాతం ప్రజలు లంచాలు చెల్లించు కోవాల్సి వస్తుందని. 2017 లో ప్రకటించిన ఈ సర్వేలో మన దేశం రాంక్ 94 వుంది." లంచం ఇవ్వడం పుచ్చుకోవడం నేరాలు" గా వరిగణించే చట్టాలు చుట్టబండలైనాయి. అవినీతికి పాల్పడిన ఉద్యోగిని ఉద్యోగం నుండి తొలగించ డమే సరియైన శిక్ష అని సుప్రీమ్ కోర్టు పేర్కొంది. అవినీతి నిర్మూలన చట్టాలు కాగితాలకే పరిమితమైనాయి.

**ప్రపంచ అవినీతి సూచిక.భారత్**

2021లో ప్రపంచ అవినీతి సూచిక ప్రకారం. భారత దేశం ప్రపంచంలో ని 180 దేశాల అవినీతితో పోలిస్తే మనదేశం 85వ స్థానం గత సంవత్సరం 183 దేశాల తోపోలిస్తే 95 వా స్థానం శ్రీలంక 79వ స్థానం' చైనా 80.వ స్థానం' డెన్మార్క్ ఫిన్లాండ్' న్యూజిలాండ్ స్వీడన్ 'సింగాపుర్ 'స్విజర్లండ్ ' దేశాలు అతి తక్కువ అవినీతి కలిగిన దేశాల జాబితాలో మొదటి 6 స్థానాల్లో ఉన్నాయి.

**అవినీతి అభివృధికి అడ్డంకి**

భారత దేశంలో మౌలిక వసతుల కల్పనకు ప్రతి యేటా రూ " 10 లక్షల కోట్లు రోజుకురూ' 2750 కోట్లు గంటకు రూ''115 కోట్లు నిమిషానికి రూ''1.80కొట్లుఖర్చు పెడుతున్నారు. దాదాపు 9 కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారు35 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారు. 52 కోట్ల మందికి రక్షిత మంచినీటి సౌకర్యం లేదు. మరుగుదొడ్ల



సౌకర్యం లేదు. ప్రతి పథకంలో అవినీతి ప్రభిలిపోయింది. ఎయిడ్స్ మహమ్మారి కన్న.ఎక్కువగ వేగంగావ్యాపిస్తుంది .అదుపు లేని పెనుభూతంగా అవినీతి పెరిగి అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తుంది. 2007 లో ఢిల్లీకి చెందిన "ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ %డ% సెంటర్ ఫర్ మీడియా స్టడీస్'' సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో11 ప్రజాసేవా అంశాల్లో ఒదో ఒకదానిని పొందేందుకు మూడు వంతులు మంది నిరుపేదలు ఏడాదికి రూ'' 900కోట్లు చెల్లించినట్లు తేలింది. 2009 లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం భారత దేశం 542 మంది ఎం 'పి'లలో 120.మంది ఎం'పిల మీధ (నాలుగో వంతు )క్రిమినల్ చార్జీలు ఎదురుకుంటున్నట్లు 2008 లో.వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. మనుషులని అక్రమంగా తరలించడం' ఇమ్మిగ్రేషన్ నిభందనల ఉల్లంఘన' రేప్ హత్యలాంటి ఆరోపణలు ఇందులో ఉన్నాయి. 1948 నుండి2008 నాటికి దేశం నుండి రూ" 20లక్షల కోట్ల మేరకు డబ్బు అక్రమంగా విదేశాలకు చేరుకున్నట్లు అంచనా.

**అవినీతి ప్రభుత్వ రంగ సంస్థలు**

భారత దేశంలో ప్రభుత్వ, రంగ సంస్థలు ఆఫీసులు అవినీతికి అడ్డాగా మారినాయి. ప్రజా పనులు రోడ్లు కాలువల తవ్వ కం నీటి వనరులు ఆనకట్టల నిర్మాణం .గిడ్డంగుల నిర్మాణం రైల్వే ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రతి దశలో టెండర్ దశ వరకు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా మారింది .చేసిన పనులలో.నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం ప్రభుత్వ అధికారులు 'కాంట్రాక్టర్లు చేతులు కలపడం అవినీతికి పాల్పడటం వల్ల ఫలితంగా రోడ్స్ 'ప్రభుత్వ భవనాలు ప్రాజెక్టులు ఆనకట్టలు త్వరగా పాడైపోయి. కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది .

**మారని ప్రభుత్వ అధికారులు**

రవాణా రంగం 'ఆదాయ పన్ను' శాఖ రెవెన్యూ డిపార్ట్మెంట్ ' సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు 'గనులు 'కరెంట్ 'సివిల్ సప్లై డిపార్ట్మెంట్ పోలీస్ శాఖ 'పంచాయతి రాజ్ విభాగాలలో అవినీతి తీవ్ర స్థాయిలో వున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల కాలములో తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారులను పట్టుకుంటున్న అధికారులలో మార్పు రాలేదు. భూమి పత్రాలు ఇవ్వడం పాస్ పుస్తకాలు భూమిసర్వే పనుల్లో అధికారుల చేతులు తడపనిదే పని కావడం లేదు.

**అవినీతి నిర్మూలన మార్గాలు**

అవినీతి వ్యతిరేకతకు ప్రతి కుటుంభం యూనిట్ కావాలి. నీతి నిజాయితీ మానవీయ విలువలు పాటశాల కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. విద్యార్థుల్లో యువతలో అవినీతి నిర్మూలన చట్టాల మీద సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.నీతి నిజాయితీ చట్టబద్ధ పాలన 'జవాబుదారీ తనం పాటించిన నిజాయితీ గల ఉద్యోగులకు "అవార్డ్స్" ఇవ్వాలి. అవినీతి కి పాల్పడిన అధికారులను అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టిచ్చిన వ్యక్తిని స్వచంద సంస్థలకు ప్రభుత్వం అవార్డ్స్ ఇవ్వాలి.

ప్రతి ప్రభుత్వ 'ప్రైవేట్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అవినీతి నిర్మూలన మార్గాలమీద సమావేశాలు నిర్వహించాలి. నిర్ణీత కాలవ్యవధిలో ఉద్యోగులు తమ భాధ్యతలు నిర్వహించే పాలనా వరవైన సంస్కరణలు చేపట్టాలి. కేంద్ర స్థాయిలో అవినీతి నిరోధక విభాగం ఏర్పాటు' లోకాయుక్త అంబుడ్స్మెన్ వ్యవస్థలు సమాచార హక్కు చట్టం 'సిటిజెన్ చార్టర్ ఏర్పాటు 'ఫిఫ్త్ పిల్లర్" అనే సంస్థ జీరో రూపీ నోట్లను జారీచేసింది. ఎవరైన లంచం అడిగితే ఈ నోట్లను ఇవ్వాల్సిందిగా సూచించింది. లంచం తీసుకోవడం నేరం అనే హెచ్చరిక ఆ నోట్ల పై ఉంటుంది.

**అవినీతి జవాబుదారీతనం**

ప్రజలలో ప్రశ్నించే తత్వం పాలకులలో అధికారులలో జవాబుదారితనం పారదార్శనికత పెరిగినపుడు మాత్రమే అవినీతి తగ్గుతుంది. ప్రభుత్వ రంగం సంస్థలు విడుదల చేస్తున్న నిధులు పనితీరును పారదర్శకంగా చూప కలిగితె కొంత మేరకు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు. సమాచార హక్కు చట్టం అనేది ప్రతి భారతీయుని చేతిలో ఆయుధం వంటిది దీని ద్వారా సమాచారాన్ని సేకరించి కోర్టులలో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేయడం ద్వారా అవినీతిని బట్ట బయలు చేయవచ్చు .తర్వాత కాలములో అవినీతి తగ్గుముఖం పడుతుంది.

**అవినీతి ఎన్నికల సంస్కరణలు**

చట్ట సభలకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు నీతి నిజాయితీ పరులకు టికెట్ల ఇచ్చి రాజకీయ రంగములో జరుగుతున్న ధన ప్రాబల్యం అడ్డుకోవాలి. రాజకీయ పార్టీలు అవినీతికి పాల్పడిన అభర్తులకు టికెట్లు ఇవ్వకూడదు. ఎన్నికల సమయములో నోటుకు ఓటు కొనే సంస్కృతిని ఎన్నికల కమిషన్ అడ్డుకోవాలి. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన దాని కన్నా ఎక్కువ ఖర్చు చేస్తే ఆర్థిక ప్రలోభాలతో ఓటర్లను ఆకర్షించేందుకు చేసే అవినీతి అక్రమ కార్యకలాపాలను నిషేధిస్తూఎన్నికల సంస్కరణలు ప్రభుత్వం చేపట్టి అమలు చెయ్యాలి. ప్రజాస్వామ్యంలో ధన స్వాముల ప్రవేశం అడ్డుకోవాలి. అక్రమాలకు అవినీతికి కుంభకోణాల్లో చిక్కుకున్న వారిని అవినీతి ఆరోపణలు వున్న వారు చట్ట సభ సభ్యులుగా ఎన్నిక కావడానికి అనర్హులుగా ప్రకటించాలి

**అవినీతి నేరమయ రాజకీయాలు**

నేరమయ చరిత్ర వున్న వ్యక్తులు చట్ట సభలకు ప్రతినిధులుగా పోటీ చేయడాన్ని నిషేధించే చట్టాలను ఎన్నికల సంస్కరణలు ప్రవేశ పెట్టినీతి వంతులు సమర్థులు ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయ్యే వాతావరణం కలిపిస్తే రాజకీయ అవినీతి సాంద్రత తగ్గుతుంది.

**అవినీతి డిజిటల్ టెక్నాలజీ**

ప్రభుత్వ రంగం' ప్రైవేట్ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని "డిజిటల్ టెక్నాలజీ'' వినియోగించి అవినీతిని అరికట్టేందుకు బహుముఖ చర్యలు తీసుకోవాలి.

**అవినీతి వినియోగదారుల చైతన్యం**

వస్తు సేవల' క్రయ విక్రయాలలో వినియోగదారులు తప్పని సరిగా రసీదులు పొంది వినియోగదారులు తమ హక్కుల పరిరక్షణ కు పాటుపడాలి. మార్కెట్లో జరుగుతున్న మోసాలను అడ్డుకొని వ్యాపార రంగములో జరుగుతున్న అవినీతి నిర్మూలనలో ప్రతి వ్యక్తి చైతన్య వంతమైన పాత్ర పోషించి అడ్డు అదుపు లేకుండా విస్తరిస్తున్న అవినీతిని అడ్డుకోవాలి. నిరంతర అప్రమత్తత తో అవినీతి అంతానికి పాటుపడాలి.

**అవినీతి చట్టాలపై అవగాహన**

సమాచార హక్కు చట్టం పట్ల అందరూ అవగాహన పెంచుకొని ప్రజా పనుల్లో జరుగుతున్న అవినీతిని ఎక్కడికక్కడ నిలదీయాలి. అవినీతి నిర్మూలన ను%శ్రీ%ప్రతి పౌరుడు సామాజిక భాధ్యతగా స్వీకరించాలి.' "ఎవ్వరో వస్తారని ఎదో చేస్తారని "ఎదిరి చూడకుండా ప్రతి పౌరుడు చైతన్య వంతమై అవినీతి నిర్మూలన లో క్రమశిక్షణ గల సైనుకునిగా పనిచేయాలి" లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం" 'అనే భావన అందరిలో రావాలి. అవినీతి నిర్మూలన చట్టాల పై. అవగాహన పెంచుకుందాం. దేశాన్ని 'రాష్ట్రాన్ని "అవినీతి రహితంగా "మార్చుదాం అవినీతి అక్రమాల మీద ప్రజలను చైతన్య పరుస్తూప్రభుత్వం' పౌరసమాజం' మహిళా యువత 'ధార్మిక 'స్వచ్ఛంధ సంస్థలు సమిష్టిగా ఉద్యమించి అవినీతి రహిత భారత్ నిర్మాణానికి పునరంకితం మౌధాం. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం. అవినీతి అంతం మన వంతం కావాలి. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం అంటే కేవలం అవినీతిని అరికట్టే విధానాలు తెలుసుకొనితర్వాత రోజు మరిచిపోయి మళ్ళీ అవినీతికి పాలుపడకుండ ప్రపంచములోని ప్రతి దేశ ప్రభుత్వం 'ప్రతి పౌరుడు అవినీతి నిర్మూలనేలక్ష్యంగా ఉద్యమిస్తే అవినీతి రహిత సమాజం ఆవిర్భవిస్తుంది.

**నేదునూరి కనకయ్య**

## మాటూరు పేటలో ఘనంగా సోనియా పుట్టినరోజు వేడుకలు



మధిర రూరల్ డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరు పేటలో సోనియా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాదాల రామారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు స్వీట్స్ పంచారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి సాధారణ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చి తెలంగాణ ప్రజలు సోనియాకు బహుమతిగా అందజేశారని, మునుముందు ఆమె ఆశయాలతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రవి, బుచ్చి రామ్ తెల్లపరెడ్డి కృష్ణారెడ్డి మాదల నరసింహారావు మాదల రాంబాబు, అన్నే గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ జన్మదిన వేడుకలు



ఇబ్రహింపట్నం డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతి నిధి :ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆకులు నందు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియమ్మ జన్మ దిన శుభాకాంక్షలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావడంతోటి వర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్రెడ్డి రంగారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ గ్యారెంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు కౌన్సిలర్స్ భాను గౌడ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎం డి.ఫిరోజ్ మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విపక్షాల అడుగులు

హైదరాబాద్, డిసెంబర్ 9, :తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త సెక్రటేరియట్ లో మంత్రివర్గం సమావేశం నిర్వహించారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా డిసెంబరు 9 నుంచి రెండు గ్యారంటీలను అమలు చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరక ముందే విపక్ష నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఒకరి తర్వాత ఒకరు ప్రభుత్వంపై కామెంట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని, ఆరు నెలల్లోనే కూలిపోతుందని జోస్యం చెబుతున్నారు. ఏడాది ఓపిక పట్టాలని కడియం శ్రీహరి అంటే, కాంగ్రెస్ నేతల నుంచి ఫోన్లు వస్తున్నాయంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అయితే ఆరు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు. చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చుట్టూ ఉచ్చు బిగిస్తున్నా రా ? లేదంటే తమ ఎమ్మెల్యేలను చేర్చుకోండి చూద్దామంటూ ఉసి గొల్పేలా వ్యవహరిస్తున్నారా అన్నది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేల్లో చాలా మందిపై కేసులు ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్లేందుకు సాహసం చేసే అవకాశం ఉండదు. గతంలో ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో...అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఇలాగే వ్యవహరించారు. టీడీపీ ఎమ్మెల్యేలు పలువురు టచ్ లో ఉన్నారని, తాను తలచుకుంటే ప్రభుత్వం పడిపోతుందంటూ హెచ్చరించారు. సీన్ కట్ చేస్తే, 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఏపీలో లాగే బీఆర్ఎస్ నేతలు కూడా తమ ఎమ్మెల్యేలను చేర్చుకోండి అంటూ సవాల్ విసురుతున్నారా చర్చ జరుగుతోంది. పార్టీ కార్యకర్తలంతా ఒక్క ఏడాది ఓపిక పట్టాలని, ఏడాదిలోపే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి ఏర్పాటు అవుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి సంతాప సభలో ఈ కామెంట్స్ చేశారు. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా గందరగోళంలో ఉన్నారన్న ఆయన, గులాబీ పార్టీకి 39 సీట్లు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మిత్రపక్షమైన ఎంఐఎం మద్దతు ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్న కమలం పార్టీని కలుపుకొని, మరికొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమేమీ కాదన్నారు కడియం శ్రీహరి. ఏడాది వరకు ఓపిక పడితే పరిణామాలు ఎలా ఉంటాయో చూస్తారన్న ఆయన, సింహం తిరిగి వస్తుందన్నారు. బీఆర్ఎస్‌కు మంచి రోజులు వస్తాయన్న కడియం, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నందున తగాదాలు కొని తెచ్చుకోవద్దని కార్యకర్తలకు సూచించారు. పార్టీ అధికారంలోకి రాలేదని ఎవరూ భయపడనవసరం లేదని, ఆరు నెలలా.. సంవత్సరమా, రెండేళ్లా, మూడేళ్లా, మళ్లీ ప్రభుత్వం మనదే.. మన ముఖ్యమంత్రి కేసీఆరేనని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ సర్కారు పోయిందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేరనే నిరాశలో కాంగ్రెస్ ఓటర్లు ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత మూడు రోజులనుంచి ఇలాంటి సందేశాలు, వీడియోలు వస్తున్నాయని కార్యకర్తలకు వివరించారు. కాంగ్రెస్ నేతలు నుంచి కూడా ఫోన్లు వస్తున్నాయని అన్నారు. ఓడిపోయామని బాధపడాల్సిన అవసరం లేదని, బాధ్యతాయుత విపక్షంగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ ప్రజలు 39 మంది ఎమ్మెల్యేలను ఇచ్చారన్న కేటీఆర్.. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం వారితో కలిసి పోరాడుతామని తెలిపారు. తెలంగాణ ప్రజానీకం తమను వదులుకోదని విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అన్నింటినీ తెలంగాణ ప్రజలు రాసిపెట్టుకున్నారన్న కేటీఆర్ చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదన్నారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. ఏడాదికి మించి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదన్న ఆయన, ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం వస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుం దన్నారు రాజాసింగ్. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే మరిన్ని అప్పులు చేయాలని తెలిపారు. కేసీఆర్ దిగిపోతూ రాష్ట్రాన్ని అప్పుల పాలుచేశారని ఆరోపించారు. ఆ అప్పులు తీర్చలేక కాంగ్రెస్ నేతల్లో గందరగోళం మొదలవు తుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న కేసీఆర్‌ను ప్రజలు మార్చేశారని రాజాసింగ్ విమర్శించారు. ప్రజల్ని మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలు ఫామ్ హౌస్ కు పంపించేశారన్నారు. ఇలా కీలకమైన నేతలంతా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కామెంట్స్ చేస్తుండటంతో అసలు ఏం సందేశం ఇస్తున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అసలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బొటాబొటీ మార్కులతో పాస్ అయింది. అంటే 65 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రేవంత్ రెడ్డిని సీఎంగా చేయడం కాంగ్రెస్‌లో ఉన్న ఓ వర్గం ఎమ్మెల్యేలకు ఇష్టం లేదనే చర్చ కూడా నడుస్తోంది. ఇటు విపక్షాలు అదే మాట చెప్పకనే చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో అసంతృప్తులను మేనేజ్ చేసుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పెద్ద కష్టమేమీ కాదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. 2014లో కూడా బీఆర్ఎస్ ఇలా బొటాబొటీ మెజార్టీతోనే అధికారంలోకి వచ్చింది. తర్వాత ఇతర పార్టీల నేతలను చేర్చుకొని 2018నాటికి బలపడింది. ఇదే సూత్రాన్ని కాంగ్రెస్ కూడా ఎందుకు అమలు చేయదూ అనే టాక్ కూడా నడుస్తోంది. ఏమైనా సరే విపక్షాల నుంచి వినిపిస్తున్న కామెంట్స్ మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. రానున్న భవిష్యత్‌లో ఎలాంటి పరిణామాలు చూస్తామో అన్న ఆసక్తి కూడా నెలకొంది. ఈ కామెంట్స్‌పై ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి మాత్రం రియాక్షన్ రాలేదు. దృష్టి రాజకీయాల కంటే పాలనపై పెట్టాలనే ఆలోచనలో ఉన్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని అంటున్నారు. మొత్తానికి తెలంగాణ ప్రభుత్వం కొలువు దీరక ముందు నుంచే తెలంగాణలో రాజకీయం షురూ అయింది.

## ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు



హైదరాబాద్, డిసెంబర్ 9, : అసెంబ్లీ ఎన్నికల హడావుడి ముగిసి కొన్ని రోజులైనా గడవకముందే తెలంగాణలో మరో ఎన్నికల సందడి మొదలవబోతోంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి అతిత్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు ప్రారంభించాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే ఏడాది జనవరి-ఫిబ్రవరి మధ్యలో తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశముంది. 2024 జనవరి 31తో ప్రస్తుత సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుంది. క్రితం సారి 2019లో జనవరి ఒకటో తేదీనే సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. సర్పంచ్ ఎన్నికలు 2019 జనవరిలో 3 దశల్లో జరిగాయి. పదవీ కాలం ముగియడానికి మూడు నెలల ముందే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమైంది. అయితే, డిసెంబర్ చివరి వారంలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లపై కార్యదర్శుల ద్వారా వివరాలు సేకరించారు. మరో వారం పదిరోజుల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశముంది. అయితే, కొత్త ప్రభుత్వం రిజర్వేషన్లు మార్చాలని భావిస్తే తప్ప, గతంలోని పంచాయతీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లే అవకాశముందని పరిశీలకులు చెప్తున్నారు. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరి కేవలం రెండు రోజులే అయింది. మరోవైపు కాంగ్రెస్ సర్కారుకు ఇంకా గ్రామ స్థాయిలో బలమైన పట్టులేదు. పైగా రాష్ట్రంలో అధికార పార్టీ మారడం, ఆయా అసెంబ్లీ స్థానాల్లో పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలే గెలవడం, మరికొన్ని స్థానాల్లో కొత్తగా కాంగ్రెస్ శాసనసభ్యులు రావడం వంటి రాజకీయ పరిణామాల్లో పల్లెల్లోని ప్రస్తుత సర్పంచులు, ఆశావహులు అంతర్మథనంలో పడ్డారు. దీంతో గ్రామస్థాయిలో పరిస్థితులు చక్కదిద్దుకున్నాకే పంచాయతీ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. పాలకవర్గాల పదవీకాలం ముగిసిన వెంటనే కొన్ని నెలలు స్పెషల్ ఆఫీసర్ల పాలన పెడతారనే వార్తలు వినిపిస్తున్నాయి.గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటా రిజర్వేషన్లు ఖారారు చేయాల్సి ఉంటుంది. అయితే 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు రిజర్వేషన్లు అమలయ్యేలా చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే రిజర్వేషన్లు మార్చాల్సిన అవసరం ఉండదు. అలా కుదరని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మారుస్తుంది. ఎన్నికల సమయానికి రిజర్వేషన్లు సహా ఎన్నికల తేదీలనూ ప్రకటించాల్సి ఉండగా అది సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదుఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల కోసం 2023 అక్టోబర్ 1 వరకు 18 ఏళ్లు పూర్తయిన వారికి ఓటుహక్కు కల్పించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 2024, జనవరి 1వ తేదీ వరకు అవకాశం కల్పించే చాన్స్ ఉంది. దీంతో పంచాయతీల్లో ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. రానున్న రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పాలన చక్కదిద్దే పనిలో ఉన్న ప్రభుత్వం రిజర్వేషన్లు, ఓటర్ల నమోదుపై దృష్టి సారించకపోవచ్చని తెలుస్తోంది.

## సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుసోనియా గాంధీఫోటో పూలమాలలు వేసి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజు ఇంద్ర చౌక్ నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అధిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సందర్భంగా తాండూర్ పట్టణ అధ్యక్షులు అభిబు లాల మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంలో ఈరోజు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను వంద రోజులలో పూర్తి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, తాండూర్ మండల నాయకులు వడ్డే శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. సోనియా గాంధీ పుట్టిన దినోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.











కావలెను

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.

ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.

7660027683, 91549 58315












# పాతబస్తీలో ఎంఐఎం కోటకు బీటలు




హైదరాబాద్, డిసెంబర్ 9,: తెలంగాణ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకోవడం కనిపిస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ తగ్గడం, ఆ ఓటు బ్యాంక్ బీజేపీకి మళ్లడంపై భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనన్న ఆసక్తి ఏర్పడుతోంది. అదే సమయంలో పాతబస్తీలో పాతుకుపోయిన మజ్లిస్ కూ గండం పొంచి ఉందని ఫలితాలను బట్టి స్పష్టమైంది. కంచు కోటల్లాంటి నియోజకవర్గాల్లో మజ్లిస్ గట్టి పోటీ ఎదుర్కొంది. ఎవరూ పోటీ లేకపోయినా.. ఇలాంటి పరిస్థితి ఉంటే.. తమకు పోటీగా మరో పార్టీ వస్తే.. మజ్లిస్ కు వచ్చే ఫలితాల గురించి చెప్పాల్సిన పని లేదు. అందుకే ఇప్పుడు మజ్లిస్ ఏం చేయబోతోంది ? మజ్లిస్ ను టార్గెట్ చేసుకుని కాంగ్రెస్ ఏం చేయబోతోందన్న ఆసక్తి ఏర్పడుతోంది. మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ షార్ట్ కట్ లో మజ్లిస్, ఎంఐఎం అంటారు. ఓవైసీ కుటుంబ ఆస్తి లాంటి పార్టీ. పాతబస్తీలో ముస్లింలకు తామే పరిరక్షకులమని.. తమను కాదంటే మీరు బతకలేరన్నట్లుగా అక్కడి ప్రజలకు నూరి పోస్తారు. ఇదొక్కటే కాదు.. వారి విజయరహస్యం పాతబస్తీలోకి తమ పార్టీకి పోటీగా మరో పార్టీ రాకుండా చూసుకోవడం. ఇందు కోసం మజ్లిస్ చాలా ప్రత్యేకమైన వ్యూహాలను అమలు చేస్తూ ఉంటుంది.. అందులో ఒకటి అధికార పార్టీతో సన్నిహితంగా ఉండటం. తెలంగాణలో ఎవరు అధికారంలో ఉంటే వారితో సన్నిహితంగా ఉండి.. పాతబస్తీలోకి మీరు రావొద్దు.. బయట అంతా మా పార్టీ మీకు మద్దతు ఇస్తుందని ఒప్పందాలు చేసుకుంటారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు అదే వ్యూహం పాటించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు అదే పాటించారు. మొన్నటి ఎన్నికల్లోనూ అదే పాటించారు. ఇలాంటి వ్యూహం పాటించిన ప్రతీ సారి మంచి ఫలితాలు సాధించారు. గత రెండు దశాబ్దాలుగా వారికి ఎదురు లేకుండా పోతోంది. అయితే మజ్లిస్ పై ఓటర్లకు మొహం మెత్తుతున్న వాతావరణం కనిపిస్తోంది. ఇటీవలి ఎన్నికల్లో యాకత్పురా, మలక్ పేట, నాంపల్లిలో గట్టి పోటీ ఇచ్చారు. యాకత్పురా స్థానంలో అతి తక్కువ ఓట్లతో బయటపడ్డారు. బీఆర్ఎస్ తో పాటు ఇతర హిందూ అభ్యర్థులు ఓట్లు చీల్చడంతో వెయ్యి ఓట్లతో బయట పడ్డారు. నాంపల్లి గురించి చెప్పాల్సిన పని లేదు. ఓ దశలో మజ్లిస్ కూడా ఆశలు వదిలేసుకుంది. మలక్ పేటలో ఎప్పుడూ గట్టి పోటీ ఎదుర్కొంటూనే ఉంది. దీనికి కారణం యాకత్పురాలో మజ్లిస్ బచావో తెహరీక్.. ఎంబీటీ గట్టి పోటీ ఇవ్వడం.. నాంపల్లి, మలక్ పేటలో కాంగ్రెస్ పుంజుకోవడం. గతంలోలా ఏడు స్థానాలూ గెల్చుకున్నప్పటికీ.. మజ్లిస్ భవిష్యత్ ఇప్పటిలా వెలుగుల్లో ఉండే అవకాశం లేదని మాత్రం స్పష్టమవుతోంది. మజ్లిస్ ఇప్పుడు పాతబస్తీలో ఆధిపత్యం చెలాయిస్తోంది కానీ.. రెండు దశాబ్దాల కిందట.. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం, కాంగ్రెస్ ల మధ్య రాజకీయాలు నడుస్తున్నప్పుడు పరిస్థితి వేరుగా ఉండేది. ప్రధాన పార్టీలు పాతబస్తీలో బలం పెంచుకోలేకపోయినప్పటికీ... మజ్లిస్, ఎంబీటీల మధ్య పోరాటానికి చెరో పార్టీలు సాయం చేసేవి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పాతబస్తీలో మజ్లిస్ బచావో తెహరీక్ పార్టీని చంద్రబాబు ప్రోత్సహించేవారు. ఆ పార్టీ నేత అమానుల్లా ఖాన్ జీవించి ఉన్నప్పుడు మజ్లిస్ పరిస్థితి దారుణంగా ఉండేది. అప్పట్లో చార్మినార్ అసెంబ్లీ సీటు ఒక్కటే ఎంఐఎంకు వచ్చేది. ఎంబీటీకి నాలుగు అసెంబ్లీ సీట్లు ఉండేవి. అందుకే చంద్రబాబు అంటే.. మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ కు ఇప్పటికీ ఆగ్రహం ఉంటుంది. ఎప్పుడూ మజ్లిస్ ను టీడీపీ దగ్గరకు తీయలేదు. అయితే 2002లో ఎంబీటీ నేత అమానుల్లా ఖాన్ చనిపోవడంతో పరిస్థితి మారిపోయింది. మెల్లగా మజ్లిస్.. కాంగ్రెస్ పార్టీ సీఎం వైఎస్ సాయంతో.. పాతబస్తీ మొత్తం బలం పెంచుకుంది. ఎంబీటీని కనుమరుగు చేసేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల్లో వారు సక్సెస్ అయ్యారు. ఇంత కాలం తర్వాత మళ్లీ ఎంబీటీ బౌన్స్ బ్యాక్ అయింది. యాకత్పురా స్థానంలో గెలిచినంత పని చేసింది. ఇప్పుడు గెలవకపోవచ్చు కానీ.. మజ్లిస్ కు మళ్లీ పాత రోజులు చూపించేందుకు మాత్రం ఆ పార్టీ రెడీగా ఉంది. పాతబస్తీలో మజ్లిస్ ను ఎదుర్కోవడానికి ఎంబీటీకి అధికార పార్టీ మద్దతు అవసరం. అందుకే కాంగ్రెస్ పార్టీకి సన్నిహితం అయ్యేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ గెలిచినప్పటి నుండి ఎంబీటీ నేత అమ్జద్ ఉల్లా ఖాన్ రేవంత్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఆ పార్టీతో దగ్గర సంబంధాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## భాగ్యలక్ష్మి ఆలయంలో బీజేపీ ఎమ్మెల్యేల పూజలు

హైదరాబాద్ :బిజెపి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు శనివారం ఉదయం భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం లో పూజలు చేసారు. తరువాత ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, తర్వాత అమరవీరుల స్థూపం చేరుకొని నివాళులర్పించారు. అక్కడినుంచి శాసనసభకు చేరుకున్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర, డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి స్థానికవర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అన్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు పుల్ల ఖండం చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మావతి, కోదమగుండ్ల వెంకటాచార్యులు శిష్యులు మాదిరాజు దుర్గాప్రసాద్ ధర్మపత్ని విజయశ్రీ, మిర్యాల కొండలరావు ధర్మపత్ని రాధ, మరీదు రమేష్ ధర్మపత్ని మల్లీశ్వరి, అశోక్, శ్రీను, వాసు, వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం చేయటం శుభదినంగా అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, పుల్ల ఖండం చంద్రశేఖర్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# అసెంబ్లీ సరే... కౌన్సిల్ లో సంగతేంటి




హైదరాబాద్, డిసెంబర్ 9,: తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. అధికార మార్పిడి జరిగింది. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికార పీఠాన్ని అధిష్టించింది. ఇప్పుడు మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ పాలన కొనసాగనుంది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు ఉత్సాహంతో ఉన్నారు. రేవంత్ ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. మంత్రి వర్గం కూడా కొలువు దీరింది. అయితే రానున్న కాలమంతా అధికార పార్టీకి ఇబ్బందులు తప్పేట్లు లేవు. కేవలం ఎన్నికల మ్యానిఫెస్టోనే కాదు... చట్ట సభల్లో కూడా కాంగ్రెస్ గట్టి పోటీ ఎదుర్కొంటుంది. కాంగ్రెస్ కు మొత్తం 64 స్థానాలు, సీపీఐకి ఒక స్థానం మొత్తం 65 స్థానాలు దక్కాయి. అదే ప్రతిపక్షమైన బీఆర్ఎస్కు 39, ఎంఐఎంకు 7, బీజేపీకి ఎనిమిది స్థానాలు సాధించాయి. అంటే విపక్ష సభ్యుల సంఖ్య 54 మంది వరకూ ఉంది. ఇక్కడే కొంత ఇబ్బంది కరమైన పరిస్థి?తి ఏర్పడుతుంది. శాసనసభలో ప్రతిపక్షం నుంచి గట్టి వాయిస్ వినిపించేందుకు అన్ని పార్టీలూ సిద్ధపడతాయి. బీఆర్ఎస్, ఎంఐఎం దాదాపు మిత్రపక్షాలు కావడం, జాతీయస్థాయిలో బీజేపీ కాంగ్రెస్ కు శత్రువు కావడంతో ప్రజా సమస్యలపై కాదు...ప్రతి బిల్లును అడ్డుకునేందుకు అవి ప్రయత్నించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు రణరంగాన్ని తలపించకమానేలా లేవు. ఇప్పటి వరకూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బలమైన ప్రతిపక్షం లేదు. బీఆర్ఎస్ దే వాయిస్. అది అనుకున్నట్లే జరిగేది. ఉన్న ప్రతిపక్ష పార్టీల్లోని ఎమ్మెల్యేలను కూడా తమ పార్టీలోకి చేర్చుకుని ప్రతిపక్షం లేకుండా కేసీఆర్ చేయగలిగారు. కానీ ఇప్పుడా పరిస్థితి మాత్రం లేదు. ఖచ్చితంగా విపక్ష పార్టీలు ప్రశ్నిస్తాయి. వాటి ప్రశ్నలకు ప్రభుత్వం తప్పించుకోవడానికి వీలులేదు. సమాధానం చెప్పేవరకూ నిలదీస్తాయి. శాసనమండలిలో కాంగ్రెస్ కు బలం లేదు. శాసనసభలో బిల్లులు ఆమోదం పొందినా మండలిలో దానిని తిరస్కరించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. 2019 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ లోనూ అదే సీన్ కనిపించింది. మూడు రాజధానుల బిల్లులను శాసనసభలో బలమున్న వైసీపీ ఆమోదించి శాసనమండలికి పంపితే అక్కడ బిల్లును వెనక్కు తిప్పి పంపారు. గవర్నర్ కూడా కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యవహరించే అవకాశాలు తక్కువే. ఈ నేపథ్యంలో బిల్లుల ఆమోదానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నీ కష్టాలే. శాసనమండలిలో బీఆర్ఎస్ కే ఆధిక్యం ఉండటం, కాంగ్రెస్ కు తక్కువ స్థానాలు ఉండటంతో ఏపీ సీన్ ఇక్కడ రిపీట్ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. శాసనమండలి ఛైర్మన్ కూడా బీఆర్ఎస్ కు చెందిన వారే కావడంతో ఇక మండలిలో హస్తం పార్టీకి ఇక్కట్లు తప్పేలా లేవు. ముఖ్యమైన బిల్లుల విషయంలో బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలకు సరైన జవాబు ఇచ్చేంత వరకూ వదిలిపెట్టరు. మండలి ఛైర్మన్ కూడా ప్రతిపక్షానికి చెందిన వారు కావడంతో పెద్దల సభలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందులు ఖచ్చితంగా తలెత్తుతాయి. అయితే రెండు సార్లు సభ ఆమోదించి పంపిన తర్వాత ఖచ్చితంగా శాసనమండలి ఆమోదించాల్సి రావడం కొంత ఊరట అయినా ప్రతి కీలక బిల్లుకు కష్టపడాల్సి ఉంటుంది. టెన్షన్ పడక తప్పదు. అలాగని బిల్లులు ఆమోదించుకోకుండా ఉండలేని పరిస్థితి. తాము ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలుచేయాలి. ముఖ్యంగా భవిష్యత్ లో మండలిలో తన బలం పెంచుకునేంత వరకూ కాంగ్రెస్ కు ప్రాబ్లమ్స్ తప్పేట్లు లేవు. అలాగని బలం పెంచుకునే అవకాశమూ లేదు. పెద్దగా సంఖ్యాబలంలో తేడా లేకపోవడంతో చాలా సమయం పట్టేందుకు అవకాశముంది. ఈ పరిస్థితి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా బయటపడుతుందన్నది చూడాల్సి ఉంది.

## మహాలక్ష్మీ ఫ్రీ బస్ స్కీమ్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్: మహాలక్ష్మీ ఫ్రీ బస్ స్కీమ్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించారు. ఆయనతో పాటుగా మంత్రులు సీతక్క, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి, బాక్సర్ నిఖత్ జరీన్ లు ఈ బస్సు ప్రయాణాన్ని లాంఛనంగా ఆరంభించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోని మంత్రులు ఉత్తమ్, భట్టి, పొన్నం, తదితరులు పాల్గొన్నారు. ఈ పథకం ఇవాళ మధ్యాహ్నం 2గంటల నుంచి అమలు కానుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. సీఎస్ శాంతికుమారి, నిఖత్ జరీన్ లకు తొలి టికెట్ అందజేశారు. అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 10లక్షలకు పెంచారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈ పథకాలను ప్రారంభించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



మధిర డిసెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిప్రెసిడెంట్ ఆఫ్ ద ఇండియన్ నేషనల్ కాంగ్రెస్. సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఆమెకు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఆయుష్ తో ఉండాలని సోనియాగాంధీకి జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావులి, దారా బాలరాజ్, పట్టణ అధ్యక్షుడుమిర్యాలవెంకటరమణ గుప్తా,చావ వేణు,పాటిబండ్ల సత్యబాబు, సర్పంచ్ సైదులు పురం చిట్టిబాబు, కర్లపూడి వాసు, చెరుకూరి నాగార్జున, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ, టీవీ రెడ్డి, చావల రామరాజు, అద్దంకి రవికుమార్, నవీన్ రెడ్డి, మొండితోక సుధాకర్, మహిళా నాయకురాలు ఎంపిపి లలిత,బాహాటం వనజ రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.

# రాజకీయాలలో గెలుపు ఓటమిలు సహజం

**స్థానిక ఎన్నికలలో బిజెపి ముందుండాలి**

**భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సమావేశంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



చేవెళ్ల:(ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని సర్వేలలో ముందంజలో ఉన్న బిజెపి ఒక రెండు రోజులలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఇష్టం వచ్చినట్టుగా డబ్బు మద్యం పంచడంతో, మా పార్టీ ఓటమిపాలైందని,రాజకీయాలలో గెలుపు ఓటమిలు సహజమని చేవెళ్లలో బిజెపికి ఓటు బ్యాంకు పెరిగిందని, పార్టీలో చురుగ్గా పనిచేసిన కార్యకర్తలు నాయకులు అధైర్య పడొద్దని రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామంలో సర్పంచ్ గా పోటీచేయాలని,బిజెపి నాయకులంతా గోవా కు వెళ్దామని గోవాలో పేదోళ్ల పిల్లలు ధనవంతుల పిల్లలు ఒకే స్కూల్లో చదువుకుంటారని,గోవాలోని కొన్ని గ్రామాలను ఆదర్శంగా తీసుకొని మన గ్రామాలలో పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో కొన్ని మండలాలలో బిజెపి నాయకులపై దాడులు జరుగుతున్నాయని కొంతమంది పై కేసులు కూడా పెట్టారని,వారిపై ఉన్న కేసులను త్వరలో ఎత్తేసే విధంగా చర్య తీసుకుంటామని భరోసానిచ్చారు. ఇకపై మా కార్యకర్తలు నాయకుల పై దాడులు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.... నియోజకవర్గం ఇంచార్జ్ విటల్,ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం,జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్,మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి,బూత్ కమిటీ శక్తి కేంద్రాల అధ్యక్షులు,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా లక్ష్మీ పథకంలో ఆర్టీసీ ఉచిత ప్రయాణం ప్రారంభించిన సి ఐ వసంత్ కుమార్

మధిర డిసెంబర్ 9 ప్రజాపాలన :ది మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో మొదటి భాగం మొదటిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా తొలి సంక్షేమ పథకానికి జెండా ఊపి ప్రారంభించిన సీఐ వసంత కుమార్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో ఒకటైన మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని మధిర డిపో నందు డిపో మేనేజర్ దేవదనం ఆధ్వర్యంలో సీఐ వసంత్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈవిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మోడీకి 76 శాతం మద్దతు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9,: భారత ప్రధాని నరేంద్ర మోదీ హవా ఏమాత్రం తగ్గడం లేదు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో నరేంద్ర మోదీ టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ అనే సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచంలోనే అగ్ర దేశాలకు చెందిన నాయకులను వెనక్కి నెట్టి మరీ మోదీ మొదటి స్థానంలో నిలిచారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదారణ కలిగిన నాయకుల్లో ప్రధాని మరోసారి వ ు ు ం ద ్ ు వ ం ్ ు స లో చోటుదక్కించుకున్నారు. ఏకంగా 76 శాతం మంది ఆమోదంతో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా నిలిచారు. అమెరికాకు చెందిన కన్సల్టింగ్ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ విడుదల చేసిన గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్స్‌లో ఈ విషయం వెల్లడైంది. డిసెంబర్ 7వ తేదీ డేటా ఆధారంగా ఈ వివరాలను వెల్లడించారు. నవంబర్ 29 నుంచి డిసెబర్ 5వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ వివరాలను వెల్లడించారు. ఈ రేటింగ్ ప్రకారం మోదీ తర్వాత 66 శాతం ప్రజాదారణతో మెక్సికో ప్రధాని అండ్రిస్ మాన్యుయల్ లొపేజ్ ఆబార్డర్ రెండో స్థానంలో ఉన్నారు. ఇక మూడో స్థానంలో స్విట్జార్లాండ్ ప్రధాని అలైన్ బెర్సెట్ 58 శాతం ఆమోదంతో మూడో స్థానంలో నిలిచారు. ఇక 49 శాతం మంది ఆమోదంతో బ్రెజిల్ ప్రధాని.. లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా 4వ స్థానంలో నిలిచారు. ఇక 47 శాతంతో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ 5వ స్థానంలో ఉన్నారు. ఇటలీకి ప్రధాని జార్జియా మెలోని 6వ స్థానంలో నిలిచారు. పాకిస్తాన్ లోనూ... ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఎవరయ్యా అంటే అదీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసేదీ కూడా అతన్నే. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్ కూడా ఆయన వెనుకే ఉన్నారు. సెప్టెంబరులో గ్లోబల్ రేటింగ్ ఆమోదం ద్వారా విడుదల చేసిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నాయకుల జాబితాలో ప్రధాని మోదీ అగ్రస్థానంలో ఉన్నారు. అతడిని ఇష్టపడే వారు పాకిస్థాన్‌లో కూడా ఉన్నారు. నవంబర్ 29న పాకిస్థాన్ నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన అంజు ఈ విషయాన్ని వెల్లడించింది. తన ఫేస్‌బుక్ స్నేహితుడు నస్రుల్లాను వివాహమాడిన అంజు భారత్‌లోనే ఉ ం డ ి ఎ ో ఎ ా ల ని నిర్ణయించుకున్నారు. పాకిస్థాన్ నుంచి అంజు భారతదేశానికి తిరిగి వచ్చినప్పటి నుండి, ఆమె అక్కడి ప్రజల గురించి, తన అనుభవాల గురించి కొత్త విషయాలను పంచుకుంటుంది. అక్కడి ప్రజలకు ప్రధాని వోదీ అంటే చాలా ఇష్టమని, అక్కడ ఆయనకు చాలా మంది అభిమానులు ఉన్నారని అంజు చెప్పింది. పాకిస్థానపాకిస్థాన్‌లో కూడా ప్రధాని మోదీ లాంటి నాయకుడిని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పాకిస్థాన్‌లోని తన ఫేస్‌బుక్ స్నేహితుడు నస్రుల్లాతో రాజకీయాల గురించి ఎలాంటి సంభాషణలు చేయలేదన్నారు అంజు. అయితే అక్కడ ఉంటున్న తర్వాత తనకు తెలిసిందని, పాకిస్తాన్ ప్రజలు భారత ప్రధానిని చాలా గౌరవిస్తారన్నారు. ప్రధాని మోదీ గురించి, భారత్ గురించి తెలుసుకోవాలని పాకిస్థానీయులు చాలా ఆసక్తిగా ఉన్నారు. అక్కడ ప్రజలు అంజును ప్రధాని మోదీ గురించి చాలా ప్రశ్నలు అడిగారు. పాకిస్థాన్ కూడా అభివృద్ధి చెందాలంటే తమ దేశానికి ప్రధాని వోదీ లాంటి నాయకుడు అవసరమని పాకిస్థానీలు భావిస్తున్నారని అంజు పేర్కొన్నారు.



# ఇంకా కుర్చీలాటే...

న్యూఢిల్లీ, డిసెంబర్ 9, : రాజస్థాన్‌లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో ముఖ్యమంత్రి పదవిపై ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ కొనసాగుతోన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి పోటీ పడేవారి జాబితా మరింత పెరుగుతోంది. ఇందులో మొదటి పేరు మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే. ఆ తర్వాత కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు సీపీ జోషి, బాబా బాలక్ నాథ్, రాజ్యవర్ధన్ సింగ్, దియా కుమారి, కిరోరి లాల్ మీనా ఓం బిర్లా, ఓం మాథుర్, సునీల్ బన్సాల్ పేర్లు ముఖ్యమంత్రి పదవి రేసులో బలంగా వినిపిస్తున్నాయి. ఈ పేర్లు కాకుండా, మరికొన్ని పేర్లు కూడా మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఉత్తరప్రదేశ్ తరహాలో రాజస్థాన్‌లో ఒకరిని ముఖ్యమంత్రిని, ఇద్దరు ఉపముఖ్యమంత్రులను చేయాలని కేంద్ర నాయకత్వం మేథోమథనం చేస్తోంది. అయితే రాజస్థాన్‌లో మాత్రం మోదీ మ్యాజిక్ ద్వారానే సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎం పేర్లు వెల్లడి కానున్నాయి. రాజస్థాన్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు ముందు పరిశీలకులను నియమించే యోచనలో ఉంది పార్టీ అధినాయకత్వం. ఆ తర్వాత శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి, ఆ శాసనసభా పక్ష సమావేశంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తారు. ఇదిలావుంటే మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలందరినీ తన ఇంటికి విందుకు ఆహ్వానించారు. ఈ ఆహ్వానం మేరకు 35 మందికి పైగా ఎమ్మెల్యేలు రాజే ఇంటికి చేరుకున్నారు. ఇది మాజీ సీఎం వసుంధర రాజే బలప్రదర్శనగా రాజకీయ వర్గాల్లో భావిస్తున్నారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఢిల్లీ చేరుకున్నారు. ఇక్కడ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో రాజే భేటీ అయ్యారు. ఈ భేటీలో వసుంధరా రాజే కుమారుడు దుష్యంత్ సింగ్ కూడా ఆమెతోనే ఉన్నారు. రాజస్థాన్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా గంటన్నరపాటు సాగిన ఈ సమావేశం అత్యంత కీలకంగా మారింది.

# రేవంత్ మొదలెట్టేశారు..!

హైదరాబాద్, డిసెంబర్ 9, : తెలంగాణ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అంతేకాకుండా ఆయన క్యాబినెట్ లోని మంత్రులతో కూడా ప్రమాణస్వీకారం చేయించారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తుండగానే ముఖ్యమంత్రి నివాసం ప్రగతి భవన్ ఎదుట నిర్మించిన ఇనుప బారి కేడ్లు నేలమట్టమయ్యాయి. అంతేకాదు ఆరు గ్యారంటీ లపై రేవంత్ రెడ్డి తొలి సంతకం పెట్టారు. 9వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ప్రకటించారు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖకు ఎన్ని అప్పులు ఉన్నాయి? ఎక్కడెక్కడ ఎంత మేర రుణాలు తీసుకొచ్చారు? డిస్కం లు ఏ స్థాయిలో అప్పుల్లో కూరుకుపోయాయి? గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు ఎటువంటివి? అనే విషయాల మీద రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అయితే గతంలో విద్యుత్ శాఖ సీఎండీ గా పనిచేసిన దేవులపల్లి ప్రభాకర్ రావు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. అయితే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి అన్ని ప్రభాకర్ రావు హయాంలోనే జరిగేవి కాబట్టి ఆయన రాజీనామాను ఆమోదించవద్దని ప్రభుత్వ కార్యదర్శిని రేవంత్ రెడ్డి ఆదేశించారు. విద్యుత్ శాఖకు ప్రస్తుతం 85 వేల కోట్ల దాకా అప్పు ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి మొన్నటిదాకా ప్రభుత్వం విద్యుత్ శాఖ చెల్లించాల్సిన బకాయిలను దాచిపెట్టింది. విద్యుత్ డిస్కం లకు ఉన్న ఆస్తుల కంటే అప్పుడే ఎక్కువ ఉన్నాయని విషయాన్ని ప్రభుత్వం బయటకు రాకుండా జాగ్రత్త పడింది. కాగ్ ఈ విషయాన్ని బయట పెట్టడంతో గత ప్రభుత్వం పదేపదే గొప్పగా చెప్పుకున్న 24 గంటల విద్యుత్ వెనుక చాలా చీకటి కోణం ఉందని తెలుస్తోంది. అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం సృష్టించేందుకు భారత రాష్ట్ర సమితి అసలు విషయాలు దాచిపెట్టిందని రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ పై సమీక్ష సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభాకర్ రావు సమక్షంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలుకు సంబంధించి శుక్రవారం సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఏసీబీ అధికారులకు రాపోలు భాస్కర్ అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందని, ఇందుకు గత ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, కెసిఆర్ కుమార్తె కవిత, మెఘా కంపెనీ ఎండి కృష్ణారెడ్డి పై ఆయన ఫిర్యాదు చేశారు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగిందని.. ఆయనపై కూడా కేసు నమోదు చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు అంచనాలతో వేల కోట్లు దారి మళ్ళించారని, తాగు, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. కేసు నమోదు చేసి విచారణ జరపాలని న్యాయవాదిని రాపోలు భాస్కర్ కోరారు. కాగా రాపోలు భాస్కర్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అందులో విషయాలు ఆధారంగా కేసు నమోదు చేసేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక నిన్నటిదాకా ఆర్మూర్ ఎమ్మెల్యేగా కొనసాగిన జీవన్ రెడ్డి పై కూడా ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. ఆర్మూర్లో ఆర్టీసీ స్థలాన్ని కొన్ని సంవత్సరాలకు జీవన్ రెడ్డి లీజుకు తీసుకున్నారు. అందులో బహుళ అంతస్తులు నిర్మించారు. వాటిని వివిధ కార్పొరేట్ సంస్థలకు కిరాయికి ఇచ్చారు. అయితే ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. విద్యుత్ శాఖకు కూడా బకాయిలు చెల్లించడం లేదు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. బకాయిలు చెల్లించని పక్షంలో షాపింగ్ కాంప్లెక్స్ కు తాళం వేస్తామని ఆర్టీసీ అధికారులు హెచ్చరించారు. కరెంటు బిల్లులు చెల్లించని నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. మొత్తానికి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై ప్రధానంగా దృష్టి సారించారు. భారత రాష్ట్ర సమితికి షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నారు.



# ఇందిరమ్మ ఇళ్లలో మళ్లీ కదలిక



హైదరాబాద్, డిసెంబర్ 9, :ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం? అత్యంత ప్రతిష్టాత్మకంగా? ఇందిరమ్మ ఇళ్ల నిర్మణాన్ని చేపట్టింది. లక్షలాది ఇళ్లను నిర్మించి లబ్దిదారులకు ఇచ్చింది. అయితే.. చాలా వరకు పూర్తి కాలేదు.. ఇంతలోనే ప్రభుత్వం మారడంతో.. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ ప్రభుత్వం విచారణ చేపట్టింది, తర్వాత ఈ ఇళ్లకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. దీంతో.. లబ్దిదారులే, అప్పులు తెచ్చి అక్కడక్కడ నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో? ఆశలు చిగురిస్తున్నాయి. తమకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి.. ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో? పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టుంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే.. 70 గజాల్లో.. ఇళ్లను నిర్మించి ఇచ్చింది, కొత్త ప్రభుత్వం నిధులు ఇవ్వడంతో పాటు? రుణం కూడా మంజూరుకు అనుమతి ఇచ్చింది. రెండు విడతలో ఈ ఇళ్లను మంజూరు చేశారు. 2014లో.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో?. ఈ పథకం ముందుకు సాగలేదు. ఈ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని.. బీఆర్ఎస్‌కు విచారణకు ఆదేశించింది. ఇందిరమ్మ ఇళ్ల స్థానంలో డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందఅయితే.. ఈ ఇళ్ల గురించి పట్టించుకోలేదు.. చాలా వరకు అసంపూర్తిగా నిర్మించారు. శిథిలావస్థలోకి చేరుకున్నాయి. కనీస వసతలు లేక? ఈ కాలనీలో అడుగు పెట్టలేకపోయారు లబ్దిదారులు.. ఎండకు ఎండుతూ ? వానకు తడుస్తూ.. ఇందిరమ్మ ఇళ్లు మరింత అధ్వాన్నంగా మారిపోయాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఇళ్లకు ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదు. ఇప్పుడు.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో లబ్దిదారుల ఆశలు చిగురుస్తున్నాయి. నిధులు మంజూరు చేస్తారని? ఎదురు చూస్తున్నారు. అంతేకాదు.. కనీస సౌకర్యాలు కల్పిస్తారనే అభిప్రాయం వ్యక్తయవుతుంది? చాలా మంది లబ్దిదారులు అప్పులు తెచ్చి, ఇళ్లను నిర్మించుకుకున్నారు. ఈ అప్పులను ప్రభుత్వమే తీర్చాలని కోరుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు.. చాలా వరకు? విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదు.. దీని కారణంగా.. ఇందిరమ్మ కాలనీలు అంధకారంలో ఉన్నాయి. కనీస సౌకర్యాలు? లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు లబ్దిదారులు. అప్పులు తెచ్చుకొని.. ఇళ్లను నిర్మించుకున్నామని. లబ్దిదారులు చెబుతున్నారు. తమకు.. కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. ఇక్కడ ఉండలేకపోతున్నామని చెబుతున్నారు.

# కర్రతో ట్రెడ్ మిల్...

వరంగల్, డిసెంబర్ 9, :ఓ మనిషిని ఆలోచింపచేస్తుంది. అవసరాన్ని అవకాశంగా మలచుకుని తమ నైపుణ్యంతో కొంత మంది నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడతారు. ఈ ఆవిష్కరణలు పదిమందికీ ఉపయోగపడడమే కాక, ఎన్నో కొత్త ఆలోచనలకు నాంది పలికే అవకాశం ఉంది. అలాంటి కోవకే చెందిన వారే వరంగల్ జిల్లా కాట్రపల్లి గ్రామానికి చెందిన హరీష్. కరెంట్ లేకుండా కర్రతో ట్రెడ్ మిల్ ను తయారు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. తక్కువ ధరకే దీన్ని అందుబాటులోకి తెచ్చి శభాష్ అనిపించుకున్నారు. మరి ఆ ఆవిష్కరణ విశేషాలేంటో చదివేయండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్ తప్పనిసరి. అయితే, వాకింగ్ ఫ్రీగా చేయడానికి కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన మైదానాలు లేవు. దీంతో చాలామంది జిమ్స్ లోనూ, ఇళ్లల్లోనూ కరెంట్ తో నడిచే ట్రెడ్ మిల్స్ (వాకర్స్)పై వాకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లాకు చెందిన హరీష్ వాకింగ్ చేస్తుండగా వచ్చిన ఆలోచనే ఈ కర్ర ట్రెడ్ మిల్ కు ప్రతిరూపం. కాట్రపల్లికి చెందిన హరీష్ పీజీ పూర్తి చేశారు. వారి కులవృత్తి వడ్రంగి కావడంతో తండ్రికి ఆసరాగా హరీష్ ఆ పని చేసేవారు. మొదటి నుంచి ఆయన తన నైపుణ్యంతో సంప్రదాయ వండ్రంగి వస్తువులను తయారు చేసేవారు. ఏదో సాధించాలనే తపనతో అందరికీ ఉపయోగపడేలా ఏదో ఒకటి తయారు చేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా తన ఆలోచనకు పదును పెట్టి ఆరోగ్యం కోసం ఉపయోగపడే ట్రెడ్ మిల్ ను కరెంట్ లేకుండా పని చేసేలా, కర్రతో తయారు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. అనుకున్నదే తడవుగా ముందుగా ప్లై వుడ్ తో ట్రెడ్ మిల్ తయారు చేశారు. అది అంతగా సక్సెస్ కాకపోవడంతో తన పనితనానికి మరింత పదును పెట్టి ఈసారి వారం రోజుల్లో కర్రతో తయారు చేసి విజయం సాధించారు. సాధారణంగా ట్రెడ్ మిల్స్ జిమ్ సెంటర్లు, ఇళ్లల్లో కరెంటుతో నడుస్తాయి. వీటిలో సెట్టింగ్స్ కు అనుగుణంగా వాకర్ వాకింగ్ చేయాలి. కానీ హరీష్ తయారు చేసిన కర్ర ట్రెడ్ మిల్ వాకర్ ఎనర్జీపై ఆధారపడి ఉంటుంది. వాకర్స్ వయసుతో సంబంధం లేకుండా ఎనర్జీని బట్టి వాకింగ్, రన్నింగ్ చేసుకోవచ్చు. ఈ నడక యంత్రం రెండు ఫీట్ల వెడల్పు, 4 ఫీట్ల పొడవు ఉంటుంది. దీని తయారీకి బెల్టులు, బేరింగ్స్, బోల్టులు, డబుల్ నట్స్ వాడినట్లు హరీష్ తెలిపారు. ఈ ట్రెడ్ మిల్ 8 నుంచి 10 సంవత్సరాల లైఫ్ టైం గ్యారెంటీ అని చెప్పారు. దీని తయారీకి రూ. 10 వేల నుంచి రూ. 15 వేల ఖర్చైనట్లు పేర్కొన్నారు. ఆర్డర్ పై తయారు చేసి విక్రయిస్తున్నామని రూ. 15 వేలు ధరగా నిర్ణయించినట్లు వెల్లడించారు. తొలుత హరీష్ ఈ ప్రయత్నం ప్రారంభించేటప్పుడు గ్రామస్థులంతా కష్టం అన్నారు. కరెంట్ ట్రెడ్ మిల్ లాంటిది విద్యుత్ లేకుండా పని చేసేలా చేయడం అసాధ్యం అని అనుకున్నారు. అయితే, ఆ మాటలేవీ పట్టించుకోకుండా హరీష్ తన లక్ష్యంపైనే ఫోకస్ పెట్టారు. కొన్ని రోజులు శ్రమించి కర్ర ట్రెడ్ మిల్ తయారు చేసి ఔరా అనిపించుకున్నారు. ఈ పరికరం కరెంట్ ట్రెడ్ మిల్ కు దీటుగా పని చేస్తుండడంతో అంతా హరీష్ ను అభినందిస్తున్నారు.

# ఉప్పల్లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, డిసెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ ప్రదాత, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఉప్పల్ రింగ్ రోడ్లో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు, 6 గ్యారంటీల అమలుపై పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్ర్యమంలో కాంగ్రెటస్ నాయక్నులు బోరంపెట కృష్ణ,డివిజన్ అద్యక్షులు బాకారం లక్ష్మణ్,ఈగ అంజన్న,తెలకల మోహన్ రెడ్డి, సంకు శేకర్ రెడ్డి ,బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి,తౌఫిక్, మురళి గౌడ్,జలీల్ పాషా,శ్రీనివాస్ యాదవ్, పూస సత్తన్న, శ్రీకాంత్ యాదవ్,సతీష్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

